మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# ఇద్దరి నిందితుల రిమాండ్

## అత్యాయత్నం కేసు వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ

**భూత్పూర్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** మహబూబ్‌గర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే కంటెస్టెడ్ అభ్యర్థి కొండ ప్రశాంత్ రెడ్డిపై హత్యాయత్నానికి చేసిన కుట్రను భగ్నం చేసినట్లు జిల్లా ఎస్పీ డి.జానకి అన్నారు. బుధవారం భూత్పూర్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ డి.జానకి మాట్లాడారు. ఈనెల 20వ తేదీన కొండ ప్రశాంత్ రెడ్డి తనపై హత్య ప్రయత్నం చేసేందుకు కొందరు కుట్ర పన్నుతున్నారని దేవరకద్ర పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు వేగవంతంగా చేయడం జరిగిందని తెలిపారు. ఏ వన్‌గా కాట్రవత్ రూఫ్ సింగ్ నాయక్ పట్టణంలోని తిమ్మసన్ పల్లి ప్రాంతానికి చెందిన వ్యక్తి కాగా, ఎ2 గా దేవరకద్రకు చెందిన అరుణాచలం నవీన్ కుమార్ ప్లాను అరెస్టు చేసినట్లు తెలిపారు. సుపారీ హత్యయత్నం కేసులో క్లూస్ టీమ్ ద్వారా ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్ కు పంపించడం జరిగిందని పేర్కొన్నారు. ఎ3 గా శ్రీకాంత్ కర్ణాటక రాష్ట్రానికి చెందిన వ్యక్తి ఇతను పరారీలో ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. ఎ4 రాఘవేంద్ర రెడ్డి చిన్న, ఎ5 శ్రీకాంత్ యాదవ్ విచారణలో ఉన్నారని పేర్కొన్నారు. 2015లో పిర్యాదుదారుడు కొండా ప్రశాంత్ రెడ్డి, నవీన్ కుమార్ తండ్రి అరుణాచలం రాజును హత్య చేసినట్లు సమాచారం. ఆ కక్షతో నవీన్ కుమార్, రూప్ సింగ్ నాయక్‌కు రూ.1,00,000 సుపారీ ఇచ్చి, కొండా ప్రశాంత్ రెడ్డిని హత్య చేయాలని పక్క ప్రణాళికను రూపొందించుకున్నారు. ఇటుక డబ్బుల విషయమై రూప్ సింగ్ తన తండ్రి వద్ద పెట్టిన డబ్బులు తిరిగి అడిగిన నేపథ్యంలో బెదిరింపులు పాల్పడడం జరిగింది. అందులో భాగంగా నవీన్ కుమార్‌తో కలిసి హత్య ప్లాన్ వేశారు. పథకం ప్రకారం, ఎ1 గా ఉన్న రూప్ సింగ్ తన మిత్రుడు ఎ3 శ్రీకాంత్ (కర్ణాటక)తో కలిసి రెండు నెలలుగా పిర్యాదుదారుని తరచూ గమనిస్తూ, సరైన సమయానికి వేచి చూశారు. ఈ విషయం పిర్యాదుదారుడికి తెలిసి, అజ్ఞాతంగా ఫోన్ సంభాషణ రికార్డ్ చేయబడి పోలీసులకు అందించారు. విచారణలో ఎ1, ఎ2లు నేరాన్ని ఒప్పుకున్నారు. వీరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. మిగతా నిందితుల కోసం గాలింపు కొనసాగుతోంది. పూర్తి విచారణ అనంతరం తగిన చర్యలు తీసుకోబడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, భూత్పూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఎస్ఐ నాగన్న, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ జానకి

### భూ సమస్యల పరిష్కారానికి

# ప్రత్యేక చొరవ చూపాలి

## నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**మద్దూర్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** రైతుల భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. బుధవారం జిల్లాలోని మద్దూరు మండలం జాదవరావుపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సును ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో ఏర్పాటు చేసిన సదస్సుల్లో రైతుల నుంచి వచ్చే సమస్యల వినతులను స్వీకరించాలన్నారు. సదస్సులో గ్రామానికి సంబంధించిన పహాని, పాత, కొత్త ఆర్ఓఆర్, సేత్వార్ తదితర భూ రికార్డులను అందుబాటులో ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. సదస్సుకి ఇప్పటిదాకా ఎన్ని దరఖాస్తులు వచ్చాయని అక్కడి సిబ్బందిని ప్రశ్నించగా 26 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో 14 అసైన్డ్ భూముల సమస్యలే ఉన్నాయని, మిగతా వాటిలో కొన్ని విరాసత్, మరికొన్ని పేరు మార్పిడిల సమస్యలు ఉన్నాయని సిబ్బంది తెలిపారు. సాదా బైనామాలపై దరఖాస్తులు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మొత్తం ఉన్న ఖాతాలెన్ని అని కలెక్టర్ అడగగా 797 ఖాతాలు ఉన్నాయని డీటి వాసుదేవ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలోమ్, సర్వేయర్ అశోక్, రెవెన్యూ అధికారులు కమలాకర్, ప్రకాష్ తదితరులున్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

# చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

## దళారులకు ధాన్యం అమ్మి నష్టపోవద్దు

**బిజినేపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** ప్రభుత్వం రైతన్నలకు అండగా ఉండి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే డా. కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ నాయినోళ్ల బాల్‌రాజు గౌడ్‌తోపాటు ప్రారంభించారు. అన్నదాతలు పండించిన పరిధాన్యాన్ని దళారులకు విక్రయించి తూకాల్లో, చెల్లింపుల్లో మోసపోవద్దని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వం వరికి కనీస మద్దతు ధర చెల్లించడంతో పాటు అదనంగా క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తుందని అన్నారు. ప్రైవేట్ వ్యాపారులకు దాన్యం విక్రుస్తే సకాలంలో నగదు చెల్లించకపోవడంతో పాటు తూకాల్లో మోసం చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గ్రామాల్లో ప్రభుత్వం ఐకేపీ, పిఎసిఎస్ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తే నగదు నేరుగా రైతు ఖాతాలో జమవుతుందని చెప్పారు. అలాగే ప్రైవేట్ వ్యాపారులు రైతుల నుంచి దాన్యం సేకరిస్తూ మోసాలకు పాల్పడినట్లు గుర్తిస్తే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేస్తారని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీరాములు, ఎంపీడీఓ కతలప్ప, ఏవో నీతి రెడ్డి, పీఏసీఎస్ సీఈవో రవీందర్, పీఏసీఎస్ డైరెక్టర్లు నవీన్ రెడ్డి, వెంకటస్వామి, ఉశన్న, సత్యనారాయణ రెడ్డి, రాంరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మిద్దె రాములు, బంగారి పర్వతాలు, ముక్తార్, రాగి మదుసూదన్ రెడ్డి, పాషా, మాన్యనాయక్, ఖలీల్ వెంకటేష్ గౌడ్, సైదులు తదితరులు ఉన్నారు.



కొనగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

# సవాళ్లను అధిగమించాలి

## పంచాయతీ కార్యదర్శులకు శిక్షణా శిబిరంలో అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** ఉద్యోగ నిర్వహణలో శిక్షణలో నేర్చుకున్న విషయాలు మరింత మెరుగ్గా పని చేసేందుకు ఉపయోగపడతాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు. బుధవారం డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు కలెక్టర్ కార్యాలయంలోని ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో ఏర్పాటుచేసిన శిక్షణకార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపుకలెక్టర్ శివేంద్రప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శు లకు ఈ శిక్షణ కార్యక్రమం తీసుకోవడం వల్ల వారికి తెలియని –మిగతా4లో..



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

# ఏసీబీ వలలో విద్యుత్ ఏఈ

**వనపర్తి క్రైమ్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూర్ మండలం ఎలక్ట్రికల్ ఏఈ కొండన్న రూ. 10,000 లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుపడ్డాడు. వనపర్తి జిల్లా ఘనపూర్ మండలం మల్కాపూర్ గ్రామం ఆగ్రో ఇండస్ట్రియల్ 160 కెవి పనులను పూర్తి చేయడంతో వీటికి సంబంధించిన బిల్లును అప్రూవల్ చేయాలని కాంట్రాక్టర్ సలీం అడగడంతో లంచం డిమాండ్ చేసినట్లు బాధితుడు తెలిపాడు. ఆరు నెలల క్రితం రూ.30 వేలు ఇవ్వడం జరిగిందని మిగిలిన పని పూర్తి చేయా లంటే ఇంకా రూ. 20 వేలు కావాలని డిమాండ్ చేయడంతో కాంట్రాక్టర్ సలీం ఏసీబీ అధికారులను సంప్రదించడంతో పదివేల రూపాయలకు ఇస్తానని బాధితుడు ఒప్పుకున్నాడు. ఒప్పందం ప్రకారం బుధవారం ఏఈకి డబ్బులు ఇస్తుండగా వెంటనే ఏసీబీ అధికారులు ఏఈ కొండయ్యను డి ఈ కార్యాలయంలో రెడ్ హ్యాండ్ గా పట్టుకొని అదుపులోకి తీసుకొని విచారణ చేపడుతున్నామని మహబూబ్ నగర్ ఏసిబి డిఎస్పి సిహెచ్ బాలకృష్ణ తెలిపారు.



ఏసీబీకి పట్టుబడిన విద్యుత్ ఏఈ కొండయ్య

# రూ.17కోట్లతో విజ్ఞాన కేంద్రం

## పాలమూరు గర్వపడేలా నిర్మిస్తాం

## పూలే ,అంబేద్కర్ పేరుతో ఏర్పాటు చేస్తాం..

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ ప్రజలందరూ గర్వపడేలా పూలే అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం ఉంటుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథి గృహం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహబూబ్‌నగర్ పట్టణం నడిబొడ్డున ఉన్న ఆర్ అండ్‌బి గెస్ట్ హౌస్ ప్రాంగణంలో గత ప్రభుత్వం వెజ్ నాన్‌వెజ్ మార్కెట్‌గా ఎలాంటి అనుమతులు లేకుండా అధికారుల పైన ఒత్తిడి తెచ్చి కొంత నిర్మాణం చేసి, మధ్యలోనే నిర్మాణపు పనులను ఆపివేశారని ఆయన చెప్పారు. ఈ ప్రాంతంలో విజ్ఞానాన్ని అందించే అధునాతన విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే ఉపయోగంగా ఉంటుందన్నారు. అందుకే గత 15 నెలలుగా ఎంతో మంది అధికారులను ఒప్పించి మెప్పించి ఈ నెల 16 వ తేదిన కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ నాలెడ్జ్ సెంటర్ కోసం జీఓ జారీ చేశారని ఆయన తెలిపారు. నాలెడ్జ్ సెంటర్ కోసం 17 కోట్లు కేటాయించారని, ముందుగా రూ. 10 కోట్ల మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రూ. 17 కోట్లు ఇక్కడ తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అంతర్జాతీయ స్థాయి లైబ్రరీ స్థాపిస్తామని, అందులో సెమినార్ హాల్స్, రీడింగ్ రూమ్స్, డిజిటల్ హాల్స్, క్లాస్ రూంలతో ఒక మంచి అహ్లాదకరమైన వాతావరణం కల్పించి లక్ష పుస్తకాలు ఇక్కడ ఉండేవిధంగా అధునాతన లైబ్రరీ ఏర్పాటు చేయాలనే తన సంకల్పం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ కూడా విద్యకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఇక్కడ ఏర్పాటు చేస్తున్న పూలే అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం (గ్రంథాలయం) అంతర్జాతీయ స్థాయి గ్రంథాలయంగా ప్రజలకు అందుబాటులోకి రాబోతోంది అని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో కళాశాలు, పాఠశాలలు, కోచింగ్ సెంటర్లు, హాస్టల్స్ ఉన్నాయని, అందుకే విజ్ఞాన కేంద్రంగా ఈ ప్రదేశం అందరికీ ఉపయోగపడుతుంది అని ఆయన చెప్పారు. అలాగే మెట్టు గడ్డ ప్రాంతంలోని డైట్ కళాశాల ప్రాంగణంలో టిడి గుట్ట వెజ్ నాన్ వెజ్ మార్కెట్‌గా నామకరణం చేసి అక్కడ నిర్మాణం చేస్తుంటే , విద్యార్థులు, విద్యార్థి సంఘాలు ఉద్యమాలు చేశారని, డైట్ కళాశాల స్థలం లో వెజ్ నాన్ వెజ్ మార్కెట్ ఏమిటి అని విద్యార్థులు ప్రశ్నించారని ఆయన గుర్తు చేశారు. అందుకే అక్కడ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. కోట్ల మంది భారతీయులకు స్ఫూర్తిని ఇచ్చిన వారు జ్యోతి బాపూలే, బాబా సాహెబ్ అంబేద్కర్ గారు అని, ఆంగ్లేయులు పరిపాలిస్తున్న కాలంలో దేశంలో కేవలం 5% అక్షరాస్యత ఉన్న సమయంలో తన ఆస్తులను అమ్మి 28 పాఠశాలలను ఏర్పాటు చేశారని , అలాగే దేశానికి రాజ్యాంగాన్ని అందించిన బాబా సాహెబ్ అంబేద్కర్ చదువు విలువ తెలిసిన వారని అందుకే వారి పేర్లను విజ్ఞాన కేంద్రానికి పెట్టడం జరిగింది అని ఆయన స్పష్టం చేశారు. త్వరలో ఈ పూలే అంబేద్కర్ విజ్ఞాన కేంద్రానికి శంకుస్థాపన చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, గుండా మనోహర్, శ్రీనివాస్ యాదవ్, మండల ఓబిసి సెల్ చైర్మన్ రాజు గౌడ్, దేవేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

# 60 రోజులుగా అన్వేషణ..!

- ఇంకా జాడ తెలియని ఆరుగురి మృతదేహాలు
- నిరంతరంగా కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్



సొరంగంలో మట్టిని తొలగిస్తున్న దృశ్యం

**నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** నాగర్ కర్నూలు జిల్లా దోమల పెంట వద్ద ఎస్ఎల్‌బీసీ తన్నెల్ ప్రమాదం జరిగి రెండు నెలలు పూర్తవుతున్న ఇంకా ఆరుగురి మృతదేహాలకు సంబంధించి ఎలాంటి ఆచూకీ లభించలేదు. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ పరిధి ఎస్ఎల్‌బిఇ సొరంగంలో ప్రమాద ఘటనకు 60 రోజులు పూర్తయ్యాయి. ఇప్పటి వరకు ఇద్దరి మృతదేహాలు లభించాయి. మిగతా ఆరుగురి కోసం అన్వేషణ కొనసాగుతోంది. డీ 1 నుంచి డీ2 ప్రదేశం వరకు దాదాపు శిథిలాలు తొలగించారు. డేంజర్ జోన్ అయిన మిగిలిన 43 మీటర్ల పరిధిలో ఆ ఆరుగురి మృతదేహాలు ఉండొచ్చని సిబ్బంది అభిప్రాయానికి వచ్చారు. 12 రకాల విభాగాల అధికారులు నిత్యం రెస్క్యూ చేస్తున్నారు.

# ప్రతి గింజనూ కొంటాం..

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** రైతులు పండించిన ప్రతి గింజను కొంటామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా వ్యవసాయ మార్కెట్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేశామని ఆయన గుర్తు చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇచ్చి కౌలు రైతులకు అభయం ఇచ్చామని ఆయన గుర్తు చేశారు. అనంతరం కింగ్ షోటోకాన్ కరాటే దూ ఇండియా 27వ వార్షికోత్సవం సందర్భంగా పట్టణంలోని మహాత్మాగాంధీ రోడ్ హైస్కూల్‌లో, ఆల్‌నూర్ హైస్కూల్, ఎస్ఎస్ గుట్టలోని సెంటర్‌లలో ఉచిత కరాటే శిక్షణకు సంబంధించిన గోడ పత్రికను ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డిసిసిబి వైస్ చైర్మన్ వెంకటయ్య, కార్యదర్శి భాస్కర్, మండల ఓబిసి సెల్ చైర్మన్ రాజు గౌడ్, డైరెక్టర్లు వెంకటాద్రి, అచ్చెన్న, రామకృష్ణ, శంకర్ నాయక్, సయ్యద్ మజీద్, భగవంతు తదితరులు పాల్గొన్నారు.

### ప్రణాళిక బద్ధంగా యువ వికాసం

# లక్ష్యాల కేటాయింపు చేయాలి

- లాభదాయకమైన యూనిట్లు ఏర్పాటుకు చర్యలు...
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రతి దశలో లబ్ధిదారులకు సహకారం అందించాలి..
- నాగర్‌కర్నూల్ జిల్లా ఇన్‌ఛార్జ్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** ప్రణాళిక బద్ధంగా యువ వికాసం లక్ష్యాలను కేటాయించాలని నాగర్‌కర్నూల్ జిల్లా ఇన్‌ఛార్జ్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరములో రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు విచారణ ప్రక్రియ, మండల స్థాయిలో విచారణ బృందాల ఏర్పాటుపై అదనపు కలెక్టర్ దేవ సహాయం, ఎల్డిఎం, డిఆర్డీఏ, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు, ఎంపీడీఓలు, బ్యాంకర్ల, ఏపీఎంలతో, ఇన్‌ఛార్జ్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకానికి జిల్లావ్యాప్తంగా 42,335, దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 50 వేల రూపాయల వరకు 100 శాతం సబ్సిడీ, లక్ష రూపాయల వరకు 90 శాతం సబ్సిడీ, 2 లక్షల వరకు 80 శాతం సబ్సిడీ, 4 లక్షల వరకు 70 శాతం సబ్సిడీతో యూనిట్ల ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం యూనిట్లు ఏర్పాటు చేయు లబ్ధిదారులకు బ్యాంకర్లు రుణాలు అందించాలని సూచించారు. లబ్ధిదారుల విచారణ ప్రక్రియ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని సూచించారు. మండల స్థాయిలో విచారణ చేయుటకు ఎంపిడిఓ, మండల ప్రత్యేక అధికారి, బ్యాంక్ మేనేజర్లు, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీ, ఈబిసి అధికారులు, డిఆర్డీఏ సిబ్బందితో కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మండల స్థాయి విచారణ తదుపరి జిల్లా కమిటీ పరిశీలన చేస్తుందని, తుది జాబితా ఆయా కార్పోరేషన్స్ కు పంపనున్నట్లు తెలిపారు. యూనిట్లు ఏర్పాటును బట్టి ఎంపిక చేసిన లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఆఫ్ లైన్, ఆన్లైన్ ద్వారా వచ్చిన అన్ని దరఖాస్తులు జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. ప్రతి మండలంలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ సదరు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల సహాయం త్వరగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లను 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగితేనే డబ్బులు విడుదల చేయాలని సూచించారు. వర్షాకాలం ప్రారంభం కంటే ముందే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న విజయేందిర బోయి

# భూభారతి చట్టం చారిత్రాత్మకం

- ధరణిలో వచ్చిన అనేక సమస్యలకు పరిష్కారం చూపిస్తూ రూపొందించిన నూతన భూభారతి చట్టం
- వనపర్తి శాసనసభ్యుడు తూడి మెగారెడ్డి
- భూభారతి చట్టం చాలా విశేషమైనది
- ప్రజలందరూ చట్టాన్ని అవగాహన చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

**శ్రీరంగాపూర్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** ఎన్నికల సందర్భంగా అప్పటి పిసిసి అధ్యక్షులుగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ధరణి వల్ల రైతులు అనుభవిస్తున్న కష్టాలను చూసి ఎన్నికల్లో గెలిపిస్తే మాయదారి ధరణి చట్టాన్ని బంగాళాఖాతంలో పాడేస్తామని చెప్పడంతో రాష్ట్ర ప్రజలు తమ ఓటు వేసి గెలిపించారని, అందుకు అనుగుణంగా 14 నెలలో ధరణి స్థానంలో కొత్తగా భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని శాసనసభ్యులు తూడి మెగారెడ్డి అన్నారు. బుధవారం శ్రీరంగాపూర్ మండలంలోని కామన్ కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన భూభారతి చట్టం 2025 అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ గత ప్రభుత్వం 18 లక్షల ఎకరాల భూమిని మాయం చేసి తీసుకొచ్చిన మాయదారి ధరణి చట్టాన్ని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బంగాళాఖాతంలో వేయడం జరిగిందని, ధరణి స్థానంలో రైతులకు మేలు చేసే రైతు పక్షపాతి అయిన భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని అన్నారు. ధరణి చట్టం ప్రకారం తహసిల్దార్ ఒకసారి రిజిస్ట్రేషన్ చేస్తే అందులో తప్పులు ఉన్న, తిరిగి సరి చేసేందుకు తహసిల్దార్‌కు గాని, ఆర్డీవో, కలెక్టర్‌కు సైతం అధికారం లేకుండా ఉండేదన్నారు. దాదాపు 9.5 లక్షల సాదా బైనామా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని స్పష్టం చేశారు. అన్నదమ్ముల మధ్య గొడవలు ఏర్పడ్డాయని, సమస్యల పరిష్కారానికి సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చేదని, అయినప్పటికీ చాలా సమస్యలు పరిష్కారం కాకుండా ఉండిపోయాయన్నారు. ఇలాంటి ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపిస్తూ భూభారతి చట్టం తీసుకురావడం జరిగిందని తెలియజేశారు. దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఏ చర్య తీసుకోకుంటే ఆటోమేటిక్‌గా పరిష్కారం అయిపోతుందని తెలిపారు. భూ సమస్యలు, సర్వే చేయడానికి త్వరలో 1000 మంది సర్వేయర్లు నియామకం చేపట్టడం జరుగుతుందని అదేవిధంగా మరో 600 మంది ప్రైవేటు సర్వేయర్లకు శిక్షణ ఇచ్చి సేవలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి 56 యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ మంజూరుచేయడం జరిగింది. వనపర్తి జిల్లాలో సైతం 200కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్‌ను మంజూరు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా విశ్రాంత ఐఏఎస్ మురళి సలహాలు సూచనల మేరకు ప్రతి మండల కేంద్రంలో రూ.5 కోట్ల వ్యయంతో అన్ని మౌలిక సదుపాయాలతో పాఠశాల నిర్మించి బస్సులు ఇచ్చి చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి విద్యార్థులను తరలించి విద్యాభ్యాసం చేయించడం జరుగుతుందన్నారు. శ్రీరంగాపూర్ దేవాలయ పరిధిలో పర్యాటక అభివృద్ధి కొరకు రూ. 150 కోట్లు మంజూరు చేయడం జరిగిందని అందుకు పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఏదైనా కొత్త చట్టం తీసుకు వచ్చినప్పుడు అందులోని ప్రతి అంశాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ప్రజలకు ఉంటుందన్నారు. భూభారతి చట్టం ప్రకారం ఏదైనా భూమి రిజిస్ట్రేషన్ చేసే ముందు క్షేత్రస్థాయిలో సర్వే చేసి నాలుగు దిక్కుల హద్దులు నిర్ణయించుకొని పట్టా పాసు పుస్తకంలో భూమి వివరాలతో పాటు పటం ముద్రించడం జరుగుతుందన్నారు. తద్వారా భవిష్యత్తులో ఇబ్బందుకు తలెత్తే అవకాశం ఉండదన్నారు. రిజిస్ట్రేషన్‌లో లేదా మ్యూటేషన్, సక్సేషన్ సమయంలో తప్పు జరిగిందని భావిస్తే ఆర్డిఓకు అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఆర్డీవో స్థాయిలో కూడా తప్పు చేస్తే కలెక్టరుకు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. పాస్ పుస్తకంతో పాటు ప్రతి భూమికి ఒక భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఉద్దేశపూర్వకంగా ఎవరైనా తప్పుడు సమాచారం ఇచ్చి రిజిస్ట్రేషన్ లేదా మ్యూటేషన్ చేయించుకున్న లేదా అధికారులు తప్పు చేసిన అప్పీల్ చేసుకుంటే తప్పు చేసిన వారికి నోటీసు ఇవ్వడం జరుగుతుందన్నారు. అధికారులు తప్పు చేస్తే చర్యలు తీసుకొని తప్పును సరి చేసే అవకాశం భూభారతి చట్టంలో అవకాశం ఉందన్నారు. ఎవరిదైనా భూ రికార్డులు కావాలి అనుకుంటే తహసిల్దార్ సర్టిఫైడ్‌తో వివరాలు తీసుకునే అవకాశం ఉందన్నారు. ఒక కుటుంబంలో నలుగురు అన్నదమ్ములు ఉండి తండ్రి చనిపోతే ఇద్దరు స్లాబ్ బుక్ చేసుకొని ఇద్దరమే హక్కుదారులమని అన్యాయంగా మ్యూటేషన్ చేయించుకుంటే ఇంతకుముందు చట్టంలో తప్పు సరిదిద్దుకోవడానికి వీలు లేకుండా పోయిందన్నారు. భూభారతి చట్టంలో నోటీస్ ఇచ్చి సరిదిద్దుకునే అవకాశం ఉందన్నారు. పెండింగ్ లో ఉన్న సాదా బైనామా కేసులను సైతం ఆర్డిఓ క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించుకునే అవకాశం భూభారతి చట్టంలో కల్పించిందన్నారు. అందుకే భూభారతి చట్టంపై ప్రజలు క్షుణ్ణంగా తెలుసుకోవాలని అందుకే చట్టం గురించి కరపత్రాలు పంచడం జరుగుతుందన్నారు. భూభారతి చట్టం గురించి అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం మాట్లాడి ప్రజలకు అవగాహన కల్పించారు. పెబ్బేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, పెబ్బేరు తహసిల్దార్ లక్ష్మి, శ్రీరంగాపూర్ తహసీల్దార్ మురళి, ఎంపీడీవో రవీందర్, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి

## సహపంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే, కలెక్టర్


సహపంక్తి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

**శ్రీరంగాపూర్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** పేద ప్రజలకు సైతం ఉన్నత వర్గాల ప్రజలు తినే సన్నబియ్యాన్ని ఇవ్వాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 3.10 కోట్ల మంది ప్రజలకు ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల చొప్పున ఉచితంగా సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందని వనపర్తి శాసనసభ్యులు తూడిమేగా రెడ్డి అన్నారు. బుధవారం శ్రీరంగాపూర్ మండలంలోని పశువుల వెంకటయ్య, మంజుల అనే లబ్ధిదారుని ఇంట్లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ప్రభుత్వం చౌకధర దుకాణం ద్వారా ఇచ్చిన సన్నరకం బియ్యం నాణ్యత ఎలా ఉంది అనేది స్వయంగా తిని తెలుసుకున్నారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అందులో భాగంగానే చౌకధర దుకాణం ద్వారా పేద ప్రజలకు సన్న రకం బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా, ఇందిరమ్మ ఇల్లు కావాలా, అని పశువుల వెంకటేష్ వారి సతీమణి మంజులను అడిగి తెలుసుకున్నారు. స్పందించిన కుటుంబ సభ్యులు సన్న బియ్యం అన్నం ఎంతో రుచికరంగా ఉందని ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో కలిసి ఫోటో దిగారు. రుచికరమైన భోజనం పెట్టినందుకు పర్వతాలకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురబ్, శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ మురళి ఇతర మండల అధికారులు తదితరులు ఉన్నారు.

## ఆత్మకూరులో గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు

**ఆత్మకూరు, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో నూతనంగా నిర్మించనున్న పోచమ్మ తల్లి గుడి నిర్మాణంతో పాటుగా గ్రామదేవతలైన కట్ట మైసమ్మ కర్రెమ్మ తదితర గ్రామదేవతల ఆలయ నిర్మాణాలకు బుధవారం పోచమ్మ తల్లి గుడి నిర్మాణ అధ్యక్షుడు మొగిలి శ్రీధర్ గౌడ్ నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోచమ్మ తల్లి గుడి నిర్మాణంతో పాటుగా గ్రామదేవతలకు పూర్వవైభవం తీసుకురావాలని సదుద్దేశంతో బుధవారం వేదపండితుల మధ్య భాజా భజంత్రీలతో 14 జంటలు ప్రత్యేకంగా పూజల్లో పాల్గొని నిర్మాణాలకు వేద పండితుల చేత పూజలు నిర్వహించారు. పోచమ్మ తల్లి గుడి దేవాలయ ప్రాంగణంలో గ్రామ దేవతల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయం గుడి వరకు గ్రామ దేవతల విగ్రహాలను ఊరేగింపుగా తరలించి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఉంచారు. పోచమ్మ తల్లి గుడి నిర్మాణం పూర్తయిన వెంటనే ఆయా దేవాలయాలలో గ్రామ దేవతలను ప్రతిస్తింపజేయున్నట్లుగా ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ తెలిపారు. బుధవారం పాల్గొన్న 14 జంటలలో ఆత్మకూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవి కుమార్ యాదవ్, మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు వల్లబ్దాస్ గంగాధర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్ ,ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరమేష్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు రహమతుల్లా ,కాంగ్రెస్ పార్టీ నాయకులు మనివర్ధన్ రెడ్డి, కోట్ల వెంకటేష్ ,అక్షర స్కూల్ అధినేత నాగేష్ ,దామోదర్ తదితరులతో పాటుగా పలువురు పాల్గొన్నారు.

## శ్రీ శేషదాసుల ఆరాధన

## ఉత్సవాలకు అడిషనల్ కలెక్టర్‌కు ఆహ్వాన పత్రిక

**మల్దకల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి సన్నిధానంలో వెలసిన శ్రీ శేషదాసుల 140 వ ఆరాధన ఉత్సవాలు వచ్చేనెల 4,5,6 తేదీలలో జరగనున్న ఉత్సవాలకు రావాలని బుధవారము జోగులాంబ గద్వాల జిల్లా అడిషనల్ కలెక్టర్ నర్సింగరావుకు మహోత్సవ ఆహ్వాన పత్రికను శేషదాసుల వంశీస్థుడు ధీరేంద్ర దాస్ అందజేశారు. వచ్చేనెల 4వ తేదీన పంచామృతభిషేకం, శ్రీ ధన్వంతరి హోమం, పండితులచే ప్రవచనములు, తీర్థ ప్రసాదములు, భజన మండలి వారిచే భజన కార్యక్రమం, దాసవాణి కార్యక్రమం, ఐదవ తేదీన పంచామృతభిషేకం, పవమాన హోమం, రథోత్సవం భజనచే వివిధ భజన మండలి వారిచే, పండితులచే ప్రవచనములు, దాసవాణి కార్యక్రమం, ఆరవ తేదీన పంచామృత అభిషేకం, శ్రీ సత్యనారాయణ పూజ, భజన కార్యక్రమం, పండితులచే ప్రవచనం, తీర్థ ప్రసాదములు జరుగుతాయి.

## మహిళా శిశు సంక్షేమ శాఖ అవగాహన కార్యక్రమం

**మల్దకల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** బుధవారం మల్దకల్ మండలం లో దశమి కట్ట దగ్గర మహిళా శిశు సంక్షేమ శాఖ, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ఆధ్వర్యంలో బాల్య వివాహాలను నివారించడం, బాల కార్మికులను నిర్మూలించడం, రక్త హీనత, పౌష్టికాహారం పై, వివిధ హింసల నుండి పిల్లలను రక్షించడం పై ఆట పాటలతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సిడిపిఒ హేమలత మాట్లాడుతూ బాలలందరు శ్వేతాయుత వాతావరణం లో పెరగాలని, చిన్న వయస్సులో పెళ్ళిలు చేయడం చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే సమస్యలు, నష్టాలు గురించి అవగాహన కల్పించారు, బాల కార్మిక వ్యవస్థ వలన పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందని అందుకే పిల్లలను బడికి క్రమం తప్పకుండా హాజరు అయ్యేలా చేయాలని తల్లితండ్రులకు సూచించారు. 1000 రోజుల పోషణ మాసములో భాగంగా మంచి పౌష్టికాహారం గల ఆహారం తీసుకోవాలని బయట ఫుడ్ కి దూరంగా ఉండాలని చెప్పారు. కళాకారులు ఆటపాటలతో అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసీపీఎస్ కౌన్సిలర్ సురేష్, ఓఆర్ డబ్ల్యూ ప్రకాష్, సూపర్వైజర్లు నాగరాణి, యామిని, సంధ్, సాంస్కృతిక సారథి కళాకారులు కృష్ణ, ప్రసాద్, హజరత్, కేశవులు, స్వామి, భూపతి, హెడ్ కానిస్టేబుల్ గోపాల్, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, కిషోర బాలికలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం డైరీని ఆవిష్కరణ

**గద్వాల, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయంలోని డిసిఓ కార్యాలయంలో తెలంగాణ సహకార శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం 2025 నూతన డైరీని డిసిఓ శ్రీనివాసులు, టిఎన్‌జిఓ అధ్యక్షుడు నాగార్జునగౌడ్ లు ఆవిష్కరణ చేశారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం ఒక్క నెలలో జోగులాంబ జిల్లా కార్యవర్గం ఏర్పాటు అయిందని, డైరీ కూడా తీసుకోరావడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఓ శ్రీనివాసులు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ మహేష్, విజయభాస్కర్ రెడ్డి, మన్నేశ్వరి, జిల్లా సహకారశాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు అనిసున్నిసా బేగం, బీ. రాఘవేంద్ర, అసోసియేట్ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యక్షులు తిరుమలేష్, యశోద, జాయింట్ సెక్రటరీ కృష్ణ వేణి, రాఘవేంద్ర రావుకార్యదర్శులు, వెంకటేశ్వర్ రెడ్డి, టీఎన్‌జిఓ జిల్లా అధ్యక్షుడు నాగార్జున గౌడ్, విష్ణు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలి

**అమరచింత, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో భూములు లేని పేదలందరికీ ఏడాదికి 12000 వేలు ఇస్తామని హామీ ఇచ్చిన ఇప్పటివరకు అమలు చేయడం లేదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షుడు, ఎస్ రాజు డిమాండ్ చేశారు, బుధవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ గ్రౌండ్లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర బహిరంగ సభ పోస్టరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని వాగ్దానం చేసిన ఇప్పటివరకు అమలు చేయడం లేదని, అలాగే మహిళలకు 2500 ఇస్తామని ఇవ్వడం లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 26, 27 తేదీలలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బహిరంగ సభ ఉంటుందని ఈ బహిరంగ సభకు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, తమ్మినేని వీరభద్రం, సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, జాన్ వెస్లీ, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి, భూపాల్, హాజరవుతున్నారని ఈ బహిరంగ సభకు ఉమ్మడి జిల్లాలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలు, రైతు కూలీలు, కార్మికులు భారీగా పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి, జిఎస్ గోపి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, ఎస్ అజయ్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి, ఆర్ఎన్ రమేష్, తదితరులు ఉన్నారు.

## కూచూరులో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం


వరి కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న దృశ్యం

**నవాబుపేట,ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కూచూరు లోకి రేవు గ్రామాలలో బుధవారం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఐకెపి అధికారులు మండల గ్రామ నాయకుల సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐకెపి అధికారులు మాజీ డిసిసి అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డి మాట్లాడుతూ,దళారి వాళ్ళ చేతిలో మోసపోవద్దని రైతులకు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తాము పూర్తి పారదర్శకంగా రైతులకు న్యాయం చేకూర్చేందుకు పనిచేస్తున్నామని అన్నారు.ఎక్కడ కటింగ్‌లు లేకుండా వడ్ల కొనుగోలు చేస్తున్నామని అన్నారు. కొనుగోలు కేంద్రాలలోకి ధాన్యం తీసుకువచ్చి తమ తమ సీరియల్ నంబర్ పొంది రైతులు ధీమాగా ఉండవచ్చని అతి తొందరలోనే నగదును రైతులకు అందేలా చూస్తున్నామని ఈసారి కూడా సన్న వడ్లకు రూ.500 బోనస్ అందిస్తామని అకాల వర్షాల వల్ల దురదృష్టవశాత్తు పంటలకు నష్టం జరిగితే రైతులకు అధైర్య పడవద్దని వారు అన్నారు. ప్రతి క్వింటాలుకు రైతులకు పారదర్శకంగా చెల్లింపులు జరిగేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అంకితంగా పనిచేస్తోందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి అధికారులతో పాటు మాజీ డిసిసి అధికారి ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డి, గ్రామ నాయకులు యువకులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం 2025 తీసుకురావడం చారిత్రాత్మకం

### వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి

**పెబ్బేరు, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలం కంచిరావు పల్లి గ్రామ రైతువేదిక లో బుధవారం భూభారతి చట్టం 2025 పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలెక్టర్ ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా అప్పటి పి.సి.సి. అధ్యక్షులుగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ధరణి వల్ల రైతులు అనుభవిస్తున్న కష్టాలను చూసి ఎన్నికల్లో గెలిపిస్తే మాయదారి ధరణి చట్టాన్ని బంగాళాఖాతంలో పడేస్తామని చెప్పడంతో రాష్ట్ర ప్రజలు తమ ఓటు వేసి గెలిపించారని, అందుకు అనుగుణంగా 14 నెలల్లో ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందనీ శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు.ఈసందర్భంగా శాసన సభ్యులు మాట్లాడు తూ గత ప్రభుత్వం 18లక్షల ఎకరాల భూమిని మాయం చేసి తీసుకొచ్చిన మాయదారి ధరణి చట్టాన్ని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బంగాళఖాతంలో వేయడం జరిగిందని, ధరణి స్థానంలో రైతులకు మేలు చేసే రైతు పక్షపాతి అయిన భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని అన్నారు. ధరణి చట్టం ప్రకారం తహాసిల్దార్ ఒకసారి రిజిస్ట్రేషన్ చేస్తే అందులో తప్పులు ఉన్నా, ఏ సమస్య ఉన్న తిరిగి సరి చేసేందుకు తహాశీల్దార్ కు గానీ, ఆర్డీఓ లేదా కలెక్టర్ కు సైతం అధికారం లేకుండా ఉండేదన్నారు. దాదాపు 9.5 లక్షల సాదా బైనామా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని స్పష్టం చేశారు. అన్నదమ్ముల మధ్య గొడవలు ఏర్పడ్డాయని, సమస్యల పరిష్కారానికి సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చేదని, అయినప్పటికీ చాలా సమస్యలు పరిష్కారం కాకుండా ఉండిపోయాయన్నారు. ఇలాంటి ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపిస్తూ భూ భారతి చట్టం తీసుకురావడం జరిగిందనీ తెలియజేశారు. భూభారతి చట్టం ప్రకారం సమస్యలు ఉంటే ఆర్డీఓ, కలెక్టర్‌కు అప్పీల్ చేసుకునే రెండెంచెల అప్పీల్ వ్యవస్థ భూ భారతి చట్టంలో కల్పించడం చాలా కీలకమన్నారు. భూ సమస్యల పరిష్కారానికి గతంలో డబ్బులు కట్టి సివిల్ కోర్టులో కేసు పెట్టాల్సి వచ్చేదని, ఇప్పుడు ఒక్క రూపాయి కట్టకుండా, అధికారులే ప్రజల వద్దకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని తెలియజేశారు. దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఏ చర్య తీసుకోకుంటే ఆటోమేటిక్‌గా పరిష్కారం అయిపోతుందని తెలిపారు. భూ సమస్యలు, సర్వే చేయడానికి త్వరలో 1000 మంది సర్వేయర్ల నియామకం చేపట్టడం జరుగుతుందని, అదేవిధంగా మరో 600 మంది ప్రైవేట్ సర్వేయర్లకు శిక్షణ ఇచ్చి సేవలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వనపర్తి జిల్లాలో సైతం 200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ ను మంజూరు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా విశ్రాంత ఐ.ఏ.ఎస్. మురళి సలహాలు సూచనల మేరకు ప్రతి మండల కేంద్రంలో రూ. 5 కోట్ల వ్యయంతో అన్ని మౌలిక సదుపాయాలతో పాఠశాల నిర్మించి బస్సులు ఇచ్చి చుట్టు పక్కల గ్రామాల నుంచి విద్యార్థులను తరలించి విద్యాభ్యాసం చేయించడం జరుగుతుందన్నారు. యాసంగిలో పండించిన ప్రతి గింజను ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని, తాలు, మట్టి ఎక్కువగా లేకుండా ఉండేందుకు కోత యంత్రాలకు ఆర్.పి.యం 1920 పెట్టీ కోతలు చేపట్టాలని సూచించారు. ప్రతి సెంటర్ లో లాగ్ బుక్ పెట్టీ వచ్చిన ధాన్యం వివరాలు నమోదు చేసుకొని ప్రతి రోజు తేమ శాతం కొలుస్తూ నిబంధనల ప్రకారం తేమ వచ్చిన వెంటనే కొనుగోలు చేస్తారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కొరకు ఏ ఒక్కరికి ఒక్క రూపాయి ఇవ్వొద్దని, అర్హులైన పేద ప్రజలకు తప్పకుండా మంజూరు అవుతాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల 425 నుండి 600 చదరపు అడుగులో మాత్రమే ఇల్లు నిర్మించుకోవాలని అప్పుడే బిల్లు పడుతుందన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుంది. అదేవిధంగా రూ. 10 వేల కోట్ల వ్యయంతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకొచ్చిందని, యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భూ భారతి చట్టం గురించి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురబీ, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం మాట్లాడి ప్రజలకు అవగాహన కల్పించారు. పెబ్బేరు మార్కెట్ యార్డు చైర్మన్ ప్రమోదిని, వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి, పెబ్బేరు తహాశీల్దార్ లక్ష్మి, ఎంపీడీఓ రవీందర్, అగ్రికల్చర్ ఆఫీసర్ షేక్ మున్న, ఏపీఓ రోజా, ఏ ఈ,డి ఈ, ఆర్ ఐ లు అగ్రికల్చర్ విలేజ్ ఆఫీసర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు రైతులు, ప్రజలు పాల్గొన్నారు.


రైతులకు భూభారతి చట్టంపై అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే

# భూ సమస్యల త్వరితగతిన పరిష్కారం కోసమే భూభారతి చట్టం


ఉప్పునుంతలలో భూ భారతి చట్టంపై వివరిస్తున్న అదనపు కలెక్టర్ అమరేందర్ ,


సదస్సుకు హాజరైన నాయకులు, రైతులు

**ఉప్పునుంతల, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** గతంలో భూ సమస్యలు పరిష్కారం కావాలంటే ఎన్నో రోజుల సమయం పట్టేదని అలాంటి భూ సమస్యలను త్వరితగతిన పరిష్కారం కోసమే భూభారతి చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని నాగర్ కర్నూలు జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల రైతు వేదికలో తహసీల్దార్ ప్రమీల ఆధ్వర్యంలో నిర్వహించిన భూ భారతి చట్టంపై జరిగిన అవగాహన సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అమరేందర్ భూ భారతి చట్టం గురించి రైతులందరికీ అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. 1971 న చట్టం ప్రకారం ఎన్నో రకాల భూముల పరిష్కారం లేని సమస్యలు ఉండేవని అలాంటి సమస్యలను భూ భారతి చట్టం ప్రకారం అన్ని సమస్యలను పరిష్కారం లభించే విధంగా భూ భారతి చట్టం రూపొందించడం జరిగిందన్నారు. భూ సమస్యలపై ఇదివరకు ఏ సమస్య వచ్చినా అధికారుల ఆధీనంలో లేకపోయే సరికి కోర్టుల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించే వాళ్లమని తెలిపారు. ఇప్పుడు అలాంటి సమస్యలు పూర్తిస్థాయిలో అధికారం అధికారులకు ఉందని అన్నారు. భూభారతి చట్టంలో 23 సెక్షన్లు ఉన్నాయని, ఈ సెక్షన్ల గురించి అదనపు కలెక్టర్ అమరేందర్ రైతులందరికీ అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. అంతకుముందు మండల నాయకులు భూభారతి చట్టం తీసుకురావడం పట్ల వారు ప్రసంగించారు. ఈ చట్టాన్ని రైతులు సద్వినియోగ పర్చుకోవాలని సూచించారు. భూభారతి చట్టంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, రైతుల భూ కష్టాలను తీర్చడం కోసమే భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా అమలు చేయడం జరిగిందని ప్రసంగించారు. ఈ అవగాహన సదస్సులో నాగర్ కర్నూలు జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్, తహసీల్దార్ ప్రమీల, మండల వ్యవసాయ అధికారి రమేష్, ఎస్సై వెంకట్ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ బిపాషా,మామిళ్ళపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు, మాజీ ఎంపీపీ అరుణ నరసింహారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ల అనంతరెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల జగత్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాల్వ గోవర్ధన్ రెడ్డి,సర్పంచులు, సింగిల్ విండో డైరెక్టర్లు, రైతులు, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు, అన్ని గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ము కోవాలి

### ఉప్పునుంతలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్


ఉప్పునుంతలలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్

**ఉప్పునుంతల,ఏప్రిల్23 ప్రభాతవార్త :** ధాన్యాన్ని రైతులు ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్ సూచించారు. స్థానిక ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్ చే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి ప్రభుత్వం కల్పించిన గిట్టుబాటు ధర పొందాలని, తేమ శాతం 17 కు మించి ఉండరాదని, వడ్లల్లో తాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ధాన్యాన్ని ఎండబెట్టుకొని కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకురావాలని, వ్యవసాయ పొలాలల నుంచి నేరుగా కొనుగోలు కేంద్రము వద్దకు తీసుకు రాకూడదని సూచించారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం వారి ఆధ్వర్యంలో మండలంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాల వద్దకు వరి ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా రైతులు నేరుగా మిల్లు దగ్గరికి వారి సొంత వాహనంలో వరి ధాన్యాన్ని తీసుకెళ్తే, ప్రభుత్వ తరఫున గాని, సొసైటీ వారు బిల్లులు చేయరని, రైతులు నేరుగా మిల్లు వద్ద విక్రయిస్తే మిల్లుల వద్ద డబ్బు తీసుకోవాల్సి వస్తుందని వివరించారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం వారు నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద నాణ్యత ప్రమాణాలు పాటించిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ రైతులకు వివరించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్, డిసిసిబి డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ సత్తు భూపాల్ రావు, జిల్లా సహకార అధికారి రఘునాథ రావు,తహసీల్దార్ ప్రమీల, సూపరింటెండెంట్ మధు, మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాల్వ గోవర్ధన్ రెడ్డి,సంఘ డైరెక్టర్లు సూరం నారాయణరెడ్డి, ఆలూరి శ్రీనివాసులు, కొత్త రవీందర్ రావు,మాచర్ల సాయిబాబు,సంఘ సిఇఓ కొత్త రవీందర్ రావు , బ్యాంకు సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికై భూ భారతి చట్టం

### రైతులు దీనిపై పూర్తి అవగాహన ఏర్పర్చుకోవాలని...
### జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ


రైతు వేదికలో నిర్వహించిన భూ భారతి చట్టం 2025 అవగాహన సదస్సు

**కెటిదొడ్డి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** జోగుళాంబ గద్వాల నియోజకవర్గం కెటిదొడ్డి మండల కేంద్రము రైతు వేదికలో నిర్వహించిన భూ భారతి చట్టం 2025 అవగాహన సదస్సులో జిల్లా అదనపు కలెక్టర్ పాల్గొని, చట్టం అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందించిందన్నారు. ఎంతోమంది మేధావులు, అధికారులు భూ భారతి చట్టానికి రూపకల్పన చేశారని వివరించారు. భూ పరిపాలన వ్యవస్థ అనేక దశల్లో అభివృద్ధి చెందిందని, గతంలో జరిగిన కొన్ని చట్టాలు, సర్వేలు, పాస్‌బుక్‌లు, ఆర్.ఓ.ఆర్ చట్టం వంటి చర్యలను గుర్తుచేశారు. ధరణి పోర్టల్‌లో లేని అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభించనున్నదని తెలిపారు. ఈ చట్టాన్ని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు.చట్టం రూపొందించే సమయంలో రైతుల సంక్షేమం కోసం వారి సమస్యలను ప్రస్తావించి, అభిప్రాయాలను చట్టంలో ప్రతిబింబించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. గతంలో ధరణి ద్వారా మన జిల్లా టాప్ 5లో ఉండగా, భూ భారతి చట్టంతో ప్రక్రియలు త్వరగా పూర్తి అవుతాయని తెలిపారు. ధరణిలో భూ సమస్యలపై దరఖాస్తు చేసుకునేందుకు 33 మాడ్యూల్స్ పొందుపరచారని, దీనివల్ల ఏ సమస్యకు ఏ మాడ్యూల్‌లో దరఖాస్తు చేయాలో రైతులకు అర్థమయ్యేది కాదని అన్నారు. భూభారతిలో 6 మాడ్యూల్స్ మాత్రమే ఉండి సులభమైన దరఖాస్తు ప్రక్రియ ఉంటుందని వివరించారు. భూ భారతి చట్టంలో తహాశీల్దార్ స్థాయి నుండి సీసీఎల్ఏ స్థాయి వరకు సమస్యలను పరిష్కరించే అప్పీల్ వ్యవస్థను వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడిందని, భూమి రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం,మార్పులు,చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. వారసత్వంగా వస్తున్న యజమానులకు పేర్ల మార్పులు చేయవచ్చని తెలిపారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. ఈ దరఖాస్తులపై తహశీల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. గడువు తర్వాత ఆటోమేటిక్‌గా మూటేషన్ జరుగుతుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని, దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదని అన్నారు. గ్రామ స్థాయిలో సదస్సులు నిర్వహించి భూ సమస్యలు త్వరగా పరిష్కరించడానికి అవకాశం కల్పిస్తామన్నారు. భూ భారతి చట్టం మొదట రాష్ట్రవ్యాప్తంగా నాలుగు మండలాల్లో పైలెట్‌గా అమలవుతుందని, తరువాత ప్రతి జిల్లాలో ఒక్క మండలంలో నిర్వహించి, అవసరమైతే మార్పులు చేసి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తారని తెలిపారు. రాబోయే రోజులలో భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులు కృషి చేస్తారని తెలిపారు. భూమి హక్కుల రక్షణకు భూ భారతి చట్టం ఉపయోగకరమైందని, రైతులు దీన్ని అర్థం చేసుకుని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, గద్వాల్ మార్కెట్ యార్డు చైర్మన్ నల్ల హనుమంతు, కేటీ దొడ్డి తహాశీల్దార్ హరి కృష్ణ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో
## రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన వర్షిత



**నవాబుపేట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకు ప్రతిభ చాటిన మధ్యతరగతి కూలి బిడ్డ కూచూరు గ్రామానికి చెందిన ఇప్ప చెన్నయ్య కూతురు వర్షిత ప్రభుత్వ గురుకుల జూనియర్ కళాశాల బిజ్జారంలో మొదటి సంవత్సరం చదువుతూ రాష్ట్రస్థాయి ర్యాంకు రావడం గ్రామస్తులు ఇప్ప వర్షితకు అభినందనలు తెలియజేశారు. ప్రైవేటు కాలేజీ లకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో చదివి పట్టుదలతో చదివి రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించింది. ఇప్ప వర్షిత ఇంటర్మీడియట్ ఫస్టియర్‌లో 470 మార్కులకుగాను 467 మార్కులు సాధించి స్టేట్ ర్యాంక్ సాధించడం గ్రామానికి గర్వకారణం అని స్టేట్ ర్యాంకర్ వర్షిత తల్లిదండ్రులు ఇప్ప చెన్నయ్య, సువర్ణ దంపతులకు అభినందనలు వెల్లువెత్తాయి.

## నకిలీ విత్తనాలు యజమాని రిమాండ్

**మల్దకల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** నకిలీ విత్తనాల కేసులో కుర్తిరావులచెరువుకి చెందిన సబ్ ఆర్గనైజర్ అయిన శ్రీను అనే వ్యక్తిని బుధవారం రిమాండ్ చేయడం జరిగింది. దర్యాప్తులో ఇంకా ఎంతమంది ఉన్న వారి పై కూడా చర్యలు తీసుకుంటాం భవిష్యత్తులో ఇలాంటి నేరాలకు సంబంధించి నిందితుల ఆస్తులపై కూడా విచారణ జరిపి, చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. రైతులకు నష్టం కలిగించే నేరాల పట్ల ప్రభుత్వం గంభీరంగా ఉంది. నకిలీ విత్తనాల సరఫరాలో పాల్గొన్న వారిపై ఇకపై కూడా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎస్సై నందికర్ తెలిపారు.

## మండల ప్రత్యేక అధికారిగా సుదర్శన్


ప్రత్యేక అధికారి సుదర్శన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**నవాబుపేట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** నవాబ్ పేట మండల ప్రత్యేక అధికారిగా గతంలో శ్రీ శంకరాచారి నిర్వహిస్తుండగా వారి స్థానంలో సుదర్శన్ ఉపసంచాలకులు సాంఘిక సంక్షేమ అధికారి అధికారికంగా నియమితులయ్యారు. బుధవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల అధికారుల సమక్షంలో ఈకార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో ఎంపీడీవో జయరాం నాయక్, ఎంపీఓ భద్ర నాయక్, మండల అధికారులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టంపై అవగాహన : ఎమ్మార్వో

**ఆత్మకూరు, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చినటువంటి భూభారతి చట్టంపై ఈ నెల 25న ఆత్మకూరు మండలంలోని జూరాల గ్రామంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లుగా ఆత్మకూర్ తహశీల్దార్ చాంద్ పాషా విలేకరులకు తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు భూ సమస్యలు ఎదుర్కొంటున్న వారు పెద్ద ఎత్తున తరలివచ్చి భూభారత చట్టంపై అవగాహన చేసుకోవడమే కాకుండా తమ సమస్యలు పరిష్కరించుకునేందుకు వీలుగా ఉంటుందని ఆయన తెలిపారు. అవగాహన సదస్సుకు మఖ్తల్ నియోజకవర్గం సభ్యులు వాకిటి శ్రీహరి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి జిల్లా ఉన్నతాధికారులు పాల్గొంటున్న నేపథ్యంలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తహశీల్దార్ విజ్ఞప్తి చేశారు.

## ఉగ్రవాదులు జరిపిన దాడి హేయమైనది

**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి ప్రతినిధి ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** జమ్ము కశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడి హేయమైనదని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో ఖండించారు. ఈ సందర్భంగా మృతి చెందిన కుటుంబాలకు ఆయన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. పర్యాటకం కోసం కశ్మీర్ వెళ్లిన మామూలు ప్రజలను అత్యంత పాశవికంగా హత్యచేయడం అమానవీయం అని ఇలాంటి దుస్సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం ఉగ్రమూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండు చేశారు. మరణించిన కుటుంబాలను కేంద్రం వెంటనే ఆదుకోవాలని ఆయన కోరారు. ఎమ్మెల్యేతో పాటు వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి, వనపర్తి మాజీ జడ్పిటిసి వెంకటయ్య యాదవ్, ఆ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వొత్తులతో ఘన నివాళి



**చిన్న చింతకుంట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** జమ్ము కాశ్మీర్ లోని పహల్గాం ప్రాంతంలో ఉగ్ర వాదులు హిందూ పర్యాటకులను కాల్చి చంప డాన్ని నిరసిస్తూ బుధవారం సాయంత్రం మండ ల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో ఉగ్ర దాడిని ఖండిస్తూ చనిపోయిన పర్యాటకుల మృతికి సంతాపంగా కొవ్వొత్తులతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కురువ రమేష్ మాట్లాడుతూ ఉగ్రవాదులు హిందూ పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి 28 మందిని పొట్టన పెట్టుకున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు ఈ దాడికి పాల్పడి ముఖ్యంగా మత ఆధారంగా దాడి చేయడం పిరికిపంద చర్యని ఆయన విమర్శించారు. ఈ దాడిని భారతీయులందరూ ముక్తకంఠంతో ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. పర్యాటకులను కాల్చి చంపిన ఉగ్రవాదులను విడిచిపెట్టరాదని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు దశరథ్, నాయకులు డాక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, ఆకుల అంజన్న, లంకల రవి, బాలచంద్రుడు, దేవన్న సురేష్, మ్యాదరి వెంకటేష్, దాసరి చంద్రుడు, యువకులు పాల్గొన్నారు.

## బిజినేపల్లిలో కొవ్వొత్తుల ర్యాలీ



**బిజినేపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాం దగ్గర ఉగ్రవాదుల చేతిలో మృతిచెందిన పర్యాటకుల మృతికి సంతాపంగా బుధవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదుల దాడి దుర్మార్గపు దాడి అని, సమస్త సమాజం ఈ దాడిని ఖండించాలని .భారతదేశం నుంచి ఉగ్ర మూకలను తరిమి కొట్టాలన్నారు. వెన్నుపోటు దారులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో హిందూ సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## దాడులకు నిరసనగా శాంతియుత ర్యాలీ

**గద్వాల టౌన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** జమ్ము కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాదుల దాడులకు నిరసనగా బుధవారం సాయంత్రము గద్వాల పట్టణంలో కాగడాలతో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. దాడులో మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని పట్టణానం లో సోమనాద్రి కోట నుండి కృష్ణ వేణి చౌక్ వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ పి నాయకులు, కాంగ్రెస్ నాయకులు, బిజెపి నాయకులు, గద్వాల ఫుట్ బాల్ అసోసియేషన్ సభ్యులు, ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు, పాల్గొన్నారు. మాజీ మున్సిపల్ ఛైర్మన్ కేశవ్, రామాంజనేయులు, బండల వెంకట్రాములు, అప్సర్ బాషా, గోపాల్ ఎక్బోటే పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## న్యాయమూర్తి దంపతుల ప్రత్యేక పూజలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:**శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామివారి దేవాలయములో బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రమాకాంత్ రావు దంపతులు శ్రీ వెంకటేశ్వరస్వామివారిని దర్శించుకొని శ్రీవారికి, అమ్మవార్లకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జడ్జి దంపతులకు ఆశీర్వచనములు, స్వామి వారి తీర్థప్రసాదములు అందించారు. వారితోపాటు దేవాలయం కమిటీ ప్రెసిడెంట్ శ్మశిశెట్టి నరసింహ, ఆకారపు ఓంకార్, వి.కృష్ణమాచారి, బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ రవికాంత్ రావు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి దంపతులను శాలువాలతో సత్కరించారు.

## ఉపాధ్యాయుల కృషిని అభినందించిన గ్రామస్తులు

**కృష్ణ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని, శ్రీ జ్ఞాన సంగం హైస్కూల్ విద్యార్థులు, విద్యార్థినులకు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు శివరాజ్ పాటిల్ ప్రోగ్రెసివ్ కార్డులు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఒక విశేషమైన ఘట్టంగా నిలిచిందని, ప్రత్యేకంగా విద్యార్థుల కృషిని గుర్తించేందుకు, వారిని ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేయబడిందని అన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో కూడా ఇలాగే కృషి, పట్టుదలతో ముందుకు సాగుతూ ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆయన అన్నారు. అలాగే గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, స్థానికులు ఈ కార్యక్రమాన్ని ప్రశంసించారు. ఈ విధమైన కార్యక్రమాలు విద్యార్థుల అభివృద్ధికి దోహదం దతాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు శివరాజ్ పాటిల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాకర్ల పహాడ్ పాఠశాలలో మాతృ పాదపూజ కార్యక్రమం

**నవాబుపేట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కాకర్లపాడు గ్రామంలో 8వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశము, విద్యార్థుల తల్లిదండ్రులకు, బడిబాట కార్యక్రమం సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది. ఉదయము మాతృపాద పూజ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన కారుకొండ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ దశరథ్ సమక్షంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో విద్యార్థులు తమ తమ మాతృమూర్తులకు కాళ్లు కడిగి పూజా కార్యక్రమాలు నిర్వహించి వారితో ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలను అలరించారు. తదనంతరము విద్యార్థులకు 2024, 25వ సంవత్సరానికి గాను ప్రోగ్రెస్ కార్డ్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాంచంద్రయ్య జిల్లా మైనారిటీ విభాగం ప్రధాన కార్యదర్శి మొయినొద్దీన్, నాయకులు వీరాంజనేయులు, మల్లేష్, నర్సిములు, పిఆర్‌టియు మండల ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ గౌడ్, ఉపాధ్యాయులు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## యోగ తోనే సంపూర్ణ ఆరోగ్యం

**చిన్నచింతకుంట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:**యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవిస్తారని ప్రభుత్వ ఆయుర్వేదిక డిస్పెన్సరీ యోగ ఇన్‌స్పెక్టర్ పి. రేణుక అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఒకటి నుంచి 5 అంగన్వాడి కేంద్రాలలో పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా ఆయుష్మాన్ శాఖ ఆధ్వర్యంలో యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు, చిన్నారులు రక్తహీనతను జయించాలంటే తృణ ధాన్యాలు తీసుకోవాలని వారు సూచించారు. నిత్యం యోగా చేయడం వల్ల గర్భిణీస్త్రీలు, పిల్లల్లో శక్తి పెరిగి ఆరోగ్యవంతంగా జీవిస్తారని అంగన్వాడి సూపర్‌వైజర్ వెంకటేశ్వరమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాగునీటికి ఎమ్మెల్యే జీఎంఆర్ రు.5లక్షలు మంజూరు

**భూత్పూర్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** భూత్పూర్ మండలం తాటికొండ గ్రామంలో గత కొన్నేళ్లుగా నెలకొన్న మంచినీటి సమస్యను తీర్చేందుకు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) రు.5లక్షలు మంజూరు చశారు. మంజూరు పత్రాన్ని బుధవారం ఎమ్మెల్యే జీఎంఆర్, మిషన్ భగీరథ ఈఈ, ఏఈ, డీఈల సమక్షంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తాటికొండ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎల్పటి వెంకటేష్, నర్సింహులు, రవీందర్‌రెడ్డిలకు అందజేశారు. తమ గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను తీర్చినందున దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్)కు తాటికొండ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## హ్యాండ్ రైటింగ్‌లో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంక్

**మద్దూర్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** జిల్లా మద్దూరు పట్టణ కేంద్రానికి చెందిన గీతాంజలి స్కూల్లో పదవ తరగతి చదువుతున్న వడ్ల వైష్ణవి హ్యాండ్ రైటింగ్ లో రాష్ట్రస్థాయిలో ఫస్ట్ ర్యాంకు సాధించడం వలన గీతాంజలి స్కూల్ ప్రిన్సిపాల్, విజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ మహేష్, కరస్పాండెంట్ వెంకటయ్య విద్యార్థి వైష్ణవిని అభినందించారు. గీతాంజలి స్కూల్ నుంచి మొదటిసారిగా వైష్ణవి రావడం మాకు ఎంతో గర్వంగా ఉందని పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ అన్నారు. ఇలాంటి ర్యాంకులు మరెన్నో తీసుకోవాలని విద్యార్థినికి ఉపాధ్యాయులు తెలియజేశారు.

## దేవాలయ ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ

**గద్వాల, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :**గద్వాలజిల్లా కేంద్రంలోని నదిఅగ్రహారం సమీపంలో శ్రీ అహోబిల మఠం27వ పీఠాధిపతుల బృందావనం దేవాలయం ప్రహరీగోడ నిర్మాణానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి బుధవారం భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులను పొందారు. వేద బ్రాహ్మణులు ఎమ్మెల్యేకి శాలువా కప్పి పూలమాలవేసి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. దేవాలయ అభివృద్ధికి నా వంతు సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, మాజీ సర్పంచ్ రఘువర్ధన్ రెడ్డి, నాయకులు ఆంజనేయులు, సవారన్న, బాలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేసవి సెలవుల్లో సమయాన్ని వృధా చేయకూడదు

**ఉట్కూరు, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** 23 మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల మెగా పిటిఎం నిర్వహించడం జరిగినది బడిలో చదువుతున్న బాల బాలికల తల్లిదండ్రులతో పాటు విద్యా అభిమానులు ఇట్టి సమావేశానికి హాజరై తమ అమూల్యమైన సూచనలు సలహాలు ఎండా కాలంలో తీసుకోవలసిన తగు జాగ్రత్తలు తెలియజేయడం జరిగినది. అదేవిధంగా పాఠశాల తరఫున ఉపాధ్యాయులు హెడ్మాస్టర్ సూచనలు, సలహాలు బాల బాలికలకు ఇవ్వడం జరిగింది.

### జిల్లాకు అవసరమైన వైద్యాధికారులు, అసిస్టెంట్ ప్రొఫెసర్ల

# నియామకానికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

**అధికారులకు ఎమ్మెల్యే, కలెక్టర్ ఆదేశాలు**



వైద్యశాఖ అధికారులతో సమీక్ష చేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

**గద్వాల, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** జిల్లాకు అవసరమైన వైద్యాధికారులు, అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకం కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ సంయుక్తంగా సూచించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వైద్య కళాశాలల్లో అవసరమైన ట్యూటర్లు, సీనియర్ రెసిడెంట్లు, అసోసియేట్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు తదితర నియామకానికి అవసరమైన ఖాళీల వివరాలను శనివారం వరకు అందజేసినట్లయితే, పొరుగు సేవల క్రింద నియామకాలు చేపట్టేందుకు సోమవారం ప్రకటన జారీ చేయుటకు వీలు పడుతుందన్నారు. ఆసుపత్రికి అవసరమైన మౌలిక సదుపాయాలను గుర్తించి, వాటి పూర్తి వివరాల ప్రతిపాదనలను అందజేయాలన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ట్యూటర్లు, సీనియర్ రెసిడెంట్ల నియామకాలు చేపట్టేందుకు జిల్లా నియామక కమిటీ ఆధ్వర్యంలో ఎంపిక ప్రక్రియ చేపట్టడం జరుగుతుందన్నారు. టెక్నికల్, నాన్ టెక్నికల్ సిబ్బంది నియామకానికి పురుగు సేవల ఏజెన్సీల ద్వారా నియామకాలు చేపట్టాలని సూచించారు. ఆసుపత్రిలో అవసరమైన టీ హబ్ ఎక్స్టెన్షన్ పనులు, ఆక్సిజన్ ప్లాంట్, క్యాంటీన్ ఏర్పాటుకు టీజీఎంఐడిసి వారిని సంప్రదించి ప్రతిపాదనలను అందించాలని సూచించారు. క్యాంటీన్ నిర్వహణకు మహిళా శక్తి సభ్యులకు కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఆసుపత్రిలో అవసరమైన అన్ని వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలు ఇతర జిల్లాల్లోని ఆసుపత్రులకు ముఖ్యంగా కర్నూలు ఆసుపత్రికి రిఫర్ చేయకుండా అన్ని రకాల వైద్య సేవలను గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోనే అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. వైద్య అధికారుల నియామకాలు చేపట్టేటప్పుడు స్థానికులను ఎంపిక చేసినట్లయితే మంచి సేవలు అందించే అవకాశం ఉంటుందని సూచించారు. ఆసుపత్రి ఆవరణలో పార్కింగ్ సౌకర్యాన్ని మెరుగుపర్చేందుకు పార్కింగ్ షెడ్ ఏర్పాటు చేసి, వాహనాలను క్రమబద్ధంగా నిలిపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన మౌలిక సదుపాయాలను స్పష్టంగా గుర్తించి, వాటి పూర్తి వివరాలతో కూడిన ప్రతిపాదనలను అందించాలన్నారు. ఆసుపత్రికి అవసరమైన అన్ని సదుపాయాలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సూపరిడెంట్ ఇందిర, వైద్య కళాశాల ప్రిన్సిపల్ నాగేశ్వర్ రావు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు...

**కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి**



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:**రైతులు పండించిన పంటలను విక్రయించుకునేందుకు దళారులను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ళ రాజేష్‌రెడ్డి అన్నారు. తాడూర్ మండలం భలాన్‌పల్లి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ళ రాజేష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతీ గింజనూ కొంటామని రైతులు మోసపూరిత మాటలు నమ్మవద్దని తెలిపారు. సన్నరకం వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని, రైతులకు ఏ ఇబ్బంది ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రభుత్వ నిర్దేశించిన కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

**ఈ నెల 26న హజ్ యాత్రీకులకు టీకాలు : జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షులు షేక్ ఫరీద్ అహ్మద్**

నాగర్‌కర్నూల్ జిల్లా హజ్ సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల 26న జిల్లా కేంద్రంలోని రూబీ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు టీకాలు వేయనున్నట్లు జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేక్ ఫరీద్ అహ్మద్ తెలిపారు. హజ్ సొసైటీ చీఫ్ ప్యాట్రన్ జనాబ్ అల్హాజ్ మహమ్మద్ అబ్దుల్ హఫీజ్ ఖాన్ పర్యవేక్షణలో సొసైటీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 26వ తేదీన ఉదయం 10 గంటలకు క్యాంపు ప్రారంభమవుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ స్వరాజ్యలక్ష్మి పర్యవేక్షణలో వైద్యులు టీకాలు వేస్తారని ఆయన తెలిపారు. ఈ శిక్షణా శిబిరంతో పాటు టీకా శిబిరాన్ని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ళ రాజేష్ రెడ్డి ప్రారంభించి ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. శిక్షణ శిబిరానికి జిల్లాలోని హజ్ యాత్రికులు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

## ఎప్పటిలాగే స్కాలర్స్‌కి జిల్లా ఫస్ట్, సెకండ్ ర్యాంకులు




ర్యాంకులు సాధించిన విద్యార్థులను సన్మానించిన దృశ్యం

**వనపర్తి క్రైమ్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** నిన్న ప్రకటించిన ఐటీఈ 2025 ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాలలో బైపిసి ప్రథమ, ద్వితీయ సంవత్సరాలలో బైపిసిలో వనపర్తి జిల్లా 1,2వ ర్యాంకులు స్కాలర్స్ విద్యార్థులే సాధించారు. ద్వితీయ సంవత్సరం బైపిసిలో బి.శిరీష 992, పి.స్రవంతి 991, షాహిస్తా తస్నీయా 990 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో బి.సోని 992, డి.రాజు 989 మార్కులు సాధించారు. సిఇసి ద్వితీయ సంవత్సరంలో శృతి 917, కె.చందు 916, పి.హర్షిత 913 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం బైపిసిలో టి.సుష్మిత 436, అలీషా షాజి 435, తేజహరిణి 435,జి. సంధ్యారాణి 434, బి. మహాలక్ష్మి 433, ఆర్. శ్రావణి 432, అస్మ 432, జి. బాంధవి 430, టి. బిందు 430 మార్కులు సాధించారు. ఎంపిసి ప్రథమ సంవత్సరంలో కె.నర్మద 465, కె. శిరీష 463, ఎం.జి గీత 463, ఆర్. ప్రణవి 463, పి. విజయ్‌కుమార్ 463 మార్కులు సాధించారు. సిఇసి ప్రథమ సంవత్సరంలో టి. శ్రావణి 341 సాధించారు. ఈ ఫలితాలు సాధించిన విద్యార్థులను బొకేలు అందజేసి అభినందించారు. వీరిని ప్రోత్సహించిన అధ్యాపక, అధ్యాపకేతర బృందాన్ని కళాశాల ప్రిన్సిపల్ ఎ. శ్రీధర్, బి.మధుసూదన్‌గుప్తలను, విద్యార్థుల తల్లిదండ్రులను డైరెక్టర్లు డా.పి. జగదీశ్వర్, డా.జి. వరప్రసాదరావు, డా. బి. నాగేశ్వర్‌రెడ్డి, డా. ఎల్. సత్యనారాయణరెడ్డి లు అభినందించారు.

## ఒక దేశం.. ఒకే ఎన్నిక సమావేశం



**కల్వకుర్తి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:**ఒకటే దేశం...ఒకటే ఎన్నికలపై బిజెపి కార్యకర్తలు, నాయకులు బుధవారం కల్వకుర్తి పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్ హాజరై మాట్లాడుతూ దేశంలో ఒకేసారి ఎన్నికలు జరగడం వలన కలిగే లాభాలపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి కార్యక్రమాలు నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చి ఒకే దేశం..ఒకే ఎన్నిక కరపత్రం ఆవిష్కరణ చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు పథకాలను అమలు చేస్తుందన్నారు. అనంతరం కాశ్మీర్‌లో వీరమరణం పొందిన పర్యాటక హిందువులకు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు బండెల రామచంద్రారెడ్డి, కృష్ణగౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షులు బాబీ దేవ్, మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్, రవి గౌడ్, సురేందర్ గౌడ్, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సవాళ్లను అధిగమించాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

విషయాలు తెలుసుకోవచ్చని. ముఖ్యంగా రోజు వారి ఉద్యోగంలోని సవాళ్లను అధిగమించేందుకు ఈ శిక్షణ వారికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రిసోర్స్ పర్సన్స్ పి.కృష్ణ రిటైర్డ్ డీపీఓ, అడ్డాకల్ ఎంపిడిఓ విజయ్ కుమార్, జడ్చర్ల మండలం ఎల్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డిలు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న 35 మంది పంచాయతీ కార్యదర్శులకు రెండు రోజుల శిక్షణలో భాగంగా మొదటి రోజు సమాచార హక్కు చట్టం 2005, పంచాయతీ కార్యదర్శి పాత్ర, గ్రామ సభ సమాచార హక్కు, తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018, వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి పార్థ సారథి, ప్రాంతీయ శిక్షణ కేంద్రం మేనేజర్ హనుమంతు, పంచాయతీ సెక్రటరీలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధాన్ని కోరుకుంటే మా ఆర్మీతో తలపడండి

**టీజీవిపి నగర అధ్యక్షుడు శివ కుమార్**

**వనపర్తి రూరల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** తెలంగాణ విద్యార్థి పరిషత్ వనపర్తి జిల్లా కేంద్రంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు శివకుమార్ మాట్లాడుతూ భారతదేశంలో ప్రజలందరూ భిన్నత్వంలో ఏకత్వం లాగా బ్రతుకుతూ ఉంటే పాకిస్తాన్‌కు అమ్ముడుపోయిన కొంతమంది దేశ ప్రజల మధ్య చిచ్చుపెట్టే కుట్ర చేస్తున్నారని అన్నారు. జమ్ము కాశ్మీర్ లో పర్యటన కోసం వచ్చిన ప్రజలను విచక్షణా రహితంగా కాల్చి చంపడం చాలా బాధాకరం అని, మీరు చేస్తున్న ప్రతి కుట్రను ఎదుర్కోవడానికి ఈరోజు భారత ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మీరు నిజంగా యుద్ధాన్ని కోరుకుంటే భారత ఆర్మీతో తలపడాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వంశీ యాదవ్, జిల్లా కార్యదర్శి కేదార్‌నాథ్, ఉపాధ్యక్షుడు సాయి, నగర కార్యదర్శి దేవి ప్రసాద్, శ్రీమన్, విజయ్ ,రెమో తదితరులు పాల్గొన్నారు.

## వివాహ కార్యక్రమంలో అల్లంపూర్ ఎమ్మెల్యే

**ఇటిక్యాల, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన రాజు. పుష్పలత వివాహానికి అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా బీచుపల్లి సాగర్ ఫంక్షన్ హాల్‌లో తరుణ్ కుమార్, వాసవి వివాహ కార్యక్రమానికి అల్లంపూర్ ఎమ్మెల్యే హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అలాగే గోపాల్‌దిన్నె గ్రామంలో వినోద్ కుమార్, పూజిత వివాహానికి ఎమ్మెల్యే విజయుడు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

### భూమి సర్వే అని పిలిచి కట్టెలతో దాడి

## కేసు నమోదు చేసిన పోలీసులు

**ఖిల్లాఘణపురం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** భూమి సర్వేకు పిలిచి పలువురుపై దాడి చేసిన సంఘటన మండలంలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్సై సురేష్ గౌడ్ కథనం ప్రకారం మండల పరిధిలోని కర్ణ తాండకు చెందిన జాత్రు నాయక్ సర్వేనెంబర్ 71 భూమిని సర్వే చేయడానికి పక్క పొలాల వారికి కూడా నోటీసులు అందజేశారు. బుధవారం సర్వే జరుగుతుండగా పక్క పొలం వారైనా కూడావత్ కిషన్ అతని తండ్రి లక్ష్మణ్ వారి బాబాయిలు చిన్న లక్ష్మణ్, మాన్య పిన్ని అయిన శాంతిలు వెళ్లారు. గతంలో సర్వే చేసిన హద్దురాళ్ళు చూపిస్తుండగా పక్క భూమి వారైనా ఇస్లావత్ మన్య ,శత్రు విజయ్, శ్రీను, సోమల రవి ,కృష్ణ మరికొందరితో కలిసి కట్టెలతో రాళ్లతో కోడావత్ కిషన్ తో పాటు వారి బాబాయిలను కర్రలతో దాడి చేశారు. దీంతో వీరికి గాయాలు కావడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపాదు.

### గద్వాల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

## నూతన న్యాయమూర్తులకు సన్మానం

**గద్వాల, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా న్యాయ వ్యవస్థకు సేవలందిస్తున్న న్యాయమూర్తులకు గద్వాల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రేమ మలతని, అదనపు జిల్లా జడ్జి రవికుమార్ ని, సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మి ని, జూనియర్ సివిల్ జడ్జి పూజితలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయ వాదులు మనోహర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్సింహులు, కార్యదర్శి జయసింహా రెడ్డి, ఉపాధ్యక్షులు ఎండి ఖాజా మొయినుద్దీన్ సత్యాస్ లా అసోసియేషన్ తరపున పూజారి శ్రీధర్, పూజారి శ్రీలేఖ, కవిరాజ్ త్రిపాఠి, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, కార్యదర్శులు, న్యాయమూర్తులకు తమ శుభాకాంక్షలు తెలిపారు. న్యాయ వ్యవస్థ పట్ల గౌరవం, న్యాయ సేవల పట్ల తమ కృతజ్ఞతను తెలియజేశారు. గద్వాల న్యాయ వాదులు న్యాయమూర్తులను సత్కరించారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం

**మద్దూర్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా మద్దూరు పట్టణ కేంద్రంలో బుధవారం కోస్గి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్ది భీములు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వడ్లు వరి ధాన్య కొనుగోలు కేంద్రానికి మాత్రమే అమ్మాలి దళారులకు అమ్మి ఎట్టి పరిస్థితుల్లో మోసపోవద్దని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింలు, కాంగ్రెస్ నాయకులు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా అభిమన్యు రెడ్డి జన్మదిన వేడుకలు

**అధిక సంఖ్యలో హాజరైన జనం**



అభిమన్యురెడ్డిని గజమాలతో సత్కరించిన దృశ్యం

**రాజాపూర్, ఏప్రిల్23 ప్రభాతవార్త:**జడ్చర్ల బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన అభిమానులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మొదటగా రాయికల్ టోల్‌ప్లాజా వద్ద శాలువలతో సత్కరించి, ఆయనకు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాలానగర్ మండల్ పెద్దయ్యపల్లి చౌరస్తాలో, కేతిరెడ్డిపల్లి స్టేజి వద్ద బాలానగర్ మండలం పలు గ్రామాల బిఆర్ ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డికి జన్మదిన సందర్భంగా శాలువలతో సత్కరించి, క్రేన్‌తో భారి గజామాలలు వేసి, కేక్ కటింగ్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈపుట్టినరోజు కార్యక్రమంలో జిల్లానాయకులు, బాలానగర్ మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పలువురు నాయకులు, రాజాపూర్ మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పలువురు నాయకులు, జడ్చర్ల మండల నాయకులు, నవాబ్‌పేట్ మండల నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

### గొర్రె పిల్ల బహూకరించిన

### అల్లే తిరుపతయ్య, అల్లే శ్రీనివాస్



విద్యార్థినిలకు సైకిళ్లు అందజేస్తున్న దృశ్యం

భారత రాష్ట్ర సమితి జడ్చర్ల నియోజకవర్గ యువ నాయకులు చించోడ్ అభిమన్యు రెడ్డి జన్మదినం సందర్భంగా ఏఎంసీ మాజీ డైరెక్టర్, పెద్ద కురువ అల్లే తిరుపతయ్య, మాజీ ఉప సర్పంచ్ అల్లే శ్రీనివాస్, అభిమన్యురెడ్డికి గొంగడి కప్పి.. గొర్రె పిల్లను బహూకరించారు. ఏఎంసి మాజీ డైరెక్టర్, పెద్ద కురువ అల్లే తిరుపతయ్య, మాజీ ఉప సర్పంచ్ అల్లే శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా అభిమన్యు రెడ్డి జన్మదిన వేడుకలు



గొర్రెపిల్లను బహూకరిస్తున్న దృశ్యం

**బాలానగర్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** బాలానగర్ మండలంలోని పెద్దాయపల్లి చౌరస్తాలో బుధవారం బిఆర్ఎస్ యువ నాయకులు చించోడు అభిమన్యు రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అభిమన్యు రెడ్డి మండల బిఆర్ఎస్ నాయకులతో కలిసి కేక్ కటింగ్ చేశారు. అనంతరం మండలంలోని పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. అలాగే మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చుట్టుపక్కల గ్రామాల నుంచి నడుచుకుంటూ వచ్చి పదవ తరగతి చదవబోయే విద్యార్థినిలకు సైకిళ్ళ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### జననేతకు శుభాకాంక్షలు తెలిపిన మంచాల మల్లేష్



అనిరుధ్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

**రాజాపూర్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** జనం మెచ్చిన నేత, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు చించోడ్ అభిమన్యు రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం రాజాపూర్ మండలం చొక్కంపేట గ్రామానికి చెందిన మంచాల మల్లేష్ కేకు తినిపించి అభిమన్యు రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన జన్మదిన మహోత్సవాన్ని పురస్కరించుకొని మంచాల మల్లేష్ రాజాపూర్, బాలానగర్ మండల కేంద్రాల్లో భారీ కటౌట్లను ఏర్పాటు చేశారు. అనంతరం రాజాపూర్ జేకే ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో అభిమన్యురెడ్డికి కేకు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినట్టు మల్లేష్ తెలిపారు.